

## వర్ధన్నపేటలో మొదలైన కందువల జాతర

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త
JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 276 గురువారం 29 జనవరి 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# నామినేషన్లు ఘరూ..!

**మున్సిపోల్స్ హీట్**

**కొలిక్కిరాని అభ్యర్థుల ఎంపిక**

**అమెరికా టూర్‌లో సీఎం**

**నామినేషన్ల దాఖలుకు తుది గడువు ఈనెల 30 వరకు**

**సీఎం రాష్ట్రానికి వచ్చేది ఫిబ్రవరి 2న**

**ఫోన్‌ట్యాపింగ్ కేసుల్లో బీఆర్ఎస్ అగ్రనాయకత్వం**

**అంతర్గత కుమ్ములాటల్లో బీజేపీ**

**'పుర'పోరుతో రాజకీయం గరంగరం**

హైదరాబాద్ **జనవరి28(జర్నలిస్ట్ వార్త);**
మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల దాఖలు ప్రారంభమైంది. తొలిరోజు దాదాపు 900 నామినేషన్లు దాఖలయ్యాయి. అయితే ఏపార్టీ కూడా ఇప్పటి వరకు తమ అభ్యర్థుల్ని ప్రకటించలేదు. ఆశావహులంతా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. దీనికి ఇక రెండు రోజులే గడువు ఉంది. 'పుర' పోరు మొత్తం 15రోజుల్లో ముగియనుంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో రాజకీయ వేడి రాజుకుంది. కానీ ప్రధాన పార్టీలన్నీ ఏదో ఒక అంతర్గతమిగతా 2లో...




## మహారాష్ట్ర డిప్యూటీ సీఎం
# అజిత్ పవార్ దుర్మరణం

**బారామతిలో కూలిన ప్రయివేట్ జెట్‌డమరో నలుగురు మృతి**



## విజిబిలిటీ లేకపోవడమే కారణమా?

**ప్రధాని సహా పలువురు ప్రముఖుల సంతాపం**

**నేడు అంత్యక్రియలు -విచారణ జరుపుతున్న ఏఏఐబీ, డీజీసీఏ**

**పూనే :జనవరి28(జర్నలిస్ట్ వార్త);**
మహారాష్ట్రలో బుధవారం ఉదయం జరిగిన విమాన ప్రమాదంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ (66) దుర్మరణం పాలయ్యారు. ఆయనతో పాటు విమానంలో ప్రయాణించిన మరో నలుగురు వ్యక్తులు కూడా చనిపోయారు. వీరు ప్రయాణిస్తున్న వీఎస్ఆర్ వెంచర్స్ సంస్థ (ఢిల్లీ)కు చెందిన లియర్‌జెట్-46 విమానం పూనే జిల్లాలోని బారామతి సమీపంలో కుప్పకూలిపోయింది. విమాన రాడార్ అందించిన డేటా ప్రకారండఉదయం 8.10 గంటలకు ఈ విమానం ముంబయిలో బయలుదేరింది. మిగతా 2లో...

## మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి అమిత్ షా



**ప్రచారం కోసం అమిత్ షా, నితిన్ నబీన్ సిన్హా రానున్నారని తెలిపిన రామచందర్ రావు**

**10 రోజుల్లో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వెల్లడి**

**అమెరికా నుంచి తిరిగి వచ్చాక కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున ప్రచారం ప్రారంభించనున్న ముఖ్యమంత్రి**

**జనవరి28(జర్నలిస్ట్ వార్త);**
తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం కోసం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా రానున్నారని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు తెలిపారు. ఎన్నికల ప్రచారం కోసం జాతీయ నేతలు కూడా వస్తున్నారని ఆయన వెల్లడించారు. పది రోజుల్లో రెండు భారీ బహిరంగ సభలను ఏర్పాటు చేస్తామని, ఉత్తర తెలంగాణలో ఒక సభ, దక్షిణ తెలంగాణలో మరో సభ నిర్వహిస్తామని అన్నారు. మిగతా 2లో...

# ఆధార్ సేవలు ఇకపై ఇంట్లోనే..

## వచ్చేసింది కొత్త యాప్!

**ఆధార్ సేవలను సులభతరం చేస్తూ కొత్త యాప్ పూర్తి వెర్షన్ విడుదల**


**ఇంటి నుంచే మొబైల్ నంబర్, అడ్రస్ అప్‌డేట్ చేసుకునే సౌకర్యం**

**ఒకే యాప్‌లో కుటుంబ సభ్యుల 5 ఆధార్ కార్డుల నిర్వహణ**

**బయోమెట్రిక్ లాకింగ్, క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో పటిష్ఠ భద్రత**

**ఆఫ్‌లైన్‌లో వివరాలు పంచుకునేందుకు సెలెక్టివ్ షేర్ ఆప్షన్**

**ఢిల్లీ జనవరి28(జర్నలిస్ట్ వార్త);**
ఆధార్ కార్డు వినియోగదారులకు భారత విశిష్ట ప్రాధికార సంస్థ శుభవార్త చెప్పింది. ఆధార్ సేవలను మరింత సులభతరం చేస్తూ సరికొత్త ఫీచర్లతో కూడిన కొత్త ఆధార్ యాప్ పూర్తి వెర్షన్‌ను బుధవారం అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ద్వారా పౌరులు ఇకపై ఇంటి నుంచే అనేక ఆధార్ సంబంధిత సేవలను సులభంగా పొందవచ్చు. మిగతా 2లో...




# మేడారం.. జనసంద్రం

**ఘనంగా మహాజాతర ప్రారంభం**

**కొలువు తీరిన సారలమ్మ**

**పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు**

**గద్దెలకు చేరిన పగిడిద్దరాజు, గోవిందరాజు**

**నేడు సమ్మక్క రాక..**

**పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు**



వరంగల్ **జనవరి28(జర్నలిస్ట్ వార్త);**
మేడారం.. జనసంద్రమైంది. రెండేండ్లకోసారి జరిగే సమ్మక్క-సారలమ్మ మహాజాతర బుధవారం ఘనంగా ప్రారంభమైంది. వేలాది మంది సందర్శకులు పోటెత్తారు. జయజయ ధ్వానాల నడుమ, డోలు వాయిద్యాలు, ఆదివాసీ యువతుల నృత్యాలు, మహిళల పొర్లుదండాల మధ్య కాక కిరణ్ కొమ్ము ఊదుతూ ముందుకు సాగగా.. సారలమ్మను ప్రధాన వడ్డె కాక సారయ్య గద్దెలపై ప్రతిష్ఠించారు. బుధవారం సాయంత్రం సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలపైకి చేరడంతో మేడారం మహాజాతరలో తొలి అంకం ముగిసింది. మిగతా 2లో...

# వికసిత్ భారత్‌కు 2026 పునాది

## : రాష్ట్రపతి ముర్ము

**పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం**

**ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్.. ఈ నెల 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్న నిర్మల**



2లో.

# గ్రూప్-2 తుది ఎంపిక జాబితా విడుదల

**మొత్తం 905 పోస్టులకు గాను 891 మంది ఎంపిక**

**హారిజంటల్ రిజర్వేషన్‌తో 25 పోస్టుల్లో మార్పులకు అవకాశం**

**కోర్టు ఆదేశాలతో 2 క్రీడా కోటా పోస్టులు రిజర్వ్**

**న్యాయస్థానంలో కేసుల కారణంగా ఫలితాల్లో జాప్యం**




# సీఎంకు పాలన చేతగాక.. తప్పించుకునే యత్నం!

**మునిసిపల్ ఎన్నికల్లో గొప్ప విజయం సాధించాలి**

**ఆరూరి రమేశ్‌ను బీఆర్ఎస్ లోకి ఆహ్వానించిన కేటీఆర్**

హైదరాబాద్, **జనవరి28(జర్నలిస్ట్ వార్త);**రేవంత్‌రెడ్డికి పరిపాలన చేతగాక అప్పుల పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. కేంద్రం, ఆర్బీఐ, కాగ్‌లు నామమాత్రపు రుణాలున్నాయని చెబుతున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అప్పుల సంఖ్య పెంచి తప్పుడు లెక్కలు చూపుతోందని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ బీజేపీకి రాజీనామా చేసి తన అనుచరులతో కలిసి బుధవారం తెలంగాణ భవన్‌లో



# ఎయిర్‌పోర్ట్‌లను 350కి పెంచడమే లక్ష్యం

**భారత్ గ్లోబల్ ఏవియేషన్ హబ్‌గా మారాలి - తయారీలో స్వయం సమృద్ధి సాధిస్తాం**

**: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి -ఘనంగా వింగ్స్ ఇండియా ప్రదర్శన ప్రారంభం**



# ఆధార్ సేవలు ఇకపై ఇంట్లోనే..

(మొదటి పేజి తరువాయి)

ఆధార్ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే కీలకమైన మార్పులు చేసుకునే సౌకర్యాన్ని కల్పించారు. గతంలో ఉన్న యాప్ కంటే ఈ కొత్త యాప్ ఎన్నో ఆధునిక ఫీచర్లను అందిస్తోంది. వాస్తవానికి ఈ యాప్‌ను 2025 నవంబర్‌లో పరిచయం చేసినా, ఇప్పటివరకు పరిమిత సేవలు మాత్రమే అందుబాటులో ఉండేవి. తాజాగా పూర్తిస్థాయి వెర్షన్‌ను విడుదల చేయడంతో మొబైల్ నంబర్, ఇంటి చిరునామా వంటి వివరాలను ఇంటి నుంచే అప్‌డేట్ చేసుకోవచ్చు. యాప్‌లోని ప్రొఫైల్ సెక్షన్‌లో ఒకేసారి తమ కుటుంబ సభ్యులకు చెందిన 5 ఆధార్ కార్డులను యాడ్ చేసుకుని, వాటిని కూడా నిర్వహించుకునే వీలుంది. ఈ కొత్త యాప్‌లో భద్రతకు పెద్దపీట వేశారు. 'సెలెక్టివ్ షేర్' ఆప్షన్ ద్వారా ఆధార్ నంబర్ మొత్తం చెప్పకుండానే ఆఫ్‌లైన్‌లో గుర్తింపును ధ్రువీకరించుకోవచ్చు. ఈ ఫీచర్‌తో యూజర్లు తమ ఫొటో, పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి వివరాల్లో వేటిని షేర్ చేయాలో ఎంచుకోవచ్చు. దీనివల్ల గోప్యతకు భంగం కలగకుండా గుర్తింపును ధ్రువీకరించుకోవడం సాధ్యమవుతుంది. దీంతో పాటు బయోమెట్రిక్ లాకింగ్ (వేలిముద్ర, ముఖం, కనుపాప లాక్) ఫీచర్‌తో అదనపు భద్రతను పొందవచ్చు. ఒకవేళ ఫోన్ పోయినా లేదా దొంగిలించబడినా, యాప్ నుంచి ఆటోమేటిక్‌గా లాగ్ అవుట్ అవుతుందని యూఐడీఏఐ స్పష్టం చేసింది. యూఐడీఏఐ, కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (మీటీ) సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ యాప్ ప్రస్తుతం 13 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంది.

**యాప్ డౌన్‌లోడ్, వెరిఫికేషన్ ఎలా చేసుకోవాలంటే..!**

పౌరులు ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇన్‌స్టాల్ చేశాక, గుర్తింపు ధ్రువీకరణ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం రెండు రకాల ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ పద్ధతులు ఉన్నాయి. పాస్‌వర్డ్ ప్రొటెక్టెడ్ ఆధార్ ఫైల్ ద్వారా అవసరమైన సమాచారాన్ని మాత్రమే పంచుకోవడం ఒక విధానం కాగా, యాప్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా వెరిఫికేషన్ పూర్తి చేయడం మరో విధానం. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత వినియోగదారులు ఆధార్ సంబంధిత సేవలను సులభంగా, సురక్షితంగా పొందవచ్చు.

# గ్రూప్-2 తుది ఎంపిక జాబితా విడుదల

**అమరావతి,జనవరి28(జర్నలిస్ట్ వార్త);**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-2 తుది ఎంపిక జాబితాను విడుదల చేసింది. కొంతకాలంగా ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న అభ్యర్థుల నిరీక్షణకు తెరపడింది. మొత్తం 905 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయగా, ప్రస్తుతానికి 891 మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్లు ఏపీపీఎస్సీ ప్రకటించింది.

అయితే, ఈ 891 పోస్టుల్లో 25 పోస్టుల ఫలితాలు హైకోర్టు తీర్పునకు లోబడి ఉంటాయని, హారిజంటల్ రిజర్వేషన్ల కారణంగా వీటిలో మార్పులు జరిగే అవకాశం ఉందని కమిషన్ స్పష్టం చేసింది. మిగిలిన 866 పోస్టుల ఎంపికలో ఎలాంటి మార్పు ఉండబోదని తెలిపింది. హైకోర్టు ఆదేశాల మేరకు క్రీడా కోటాకు చెందిన రెండు పోస్టులను (న్యాయశాఖ ఏఎస్‌వో, ఎక్సైజ్ ఎస్ఐ) పక్కనపెట్టారు.

# వికసిత్ భారత్‌కు 2026 పునాది

## : రాష్ట్రపతి ముర్ము -పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం

**ఢిల్లీ జనవరి28(జర్నలిస్ట్ వార్త);**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఢిల్లీలోని పార్లమెంట్‌లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 29న (గురువారం) ఆర్థిక సర్వేను, ఫిబ్రవరి 1న (ఆదివారం) కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ.. గడిచిన ఏడాది వేగవంతమైన ప్రగతి, గొప్ప సాంస్కృతిక వారసత్వానికి గుర్తుగా నిలిచిపోయిందన్నారు. 'వికసిత్ భారత్' నిర్మాణంలో 2026వ సంవత్సరం ఒక కీలకమైన పునాది సంవత్సరంగా నిలుస్తుందని ఆమె అభివర్ణించారు. గత దశాబ్ద కాలంలో భారత్ అన్ని ప్రధాన రంగాలలో తన పునాదులను పటిష్ఠం చేసుకుందని, భవిష్యత్ వృద్ధికి బలమైన మార్గాన్ని నిర్మించుకుందని పేర్కొన్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న వేడుకలను ఆమె గుర్తుచేశారు. శ్రీ గురు తేజ్ బహదూర్ జీ 350వ షహీదీ దివస్, బిర్సా ముండా, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ప్రస్తావించారు. దేశం తన పూర్వీకుల సేవలను గౌరవించుకున్నప్పుడు, యువతరంలో స్ఫూర్తి రగులుతుందని, అది అభివృద్ధి చెందిన భారత్ దిశగా దేశ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని రాష్ట్రపతి తెలిపారు. కాగా, సమావేశాలకు ముందు మంగళవారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరిస్తామని నేతలు హామీ ఇచ్చారు. ఓట్ల దొంగతనం ఆరోపణలు, ఓటర్ల జాబితా సవరణ, ధాన్యం సేకరణ, ఉపాధి హామీ పథకం వంటి ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తామని కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశంలో తెలిపింది.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి అమిత్ షా

(మొదటి పేజి తరువాయి)

మరోవైపు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన, ఈ నెలాఖరున స్వదేశానికి రానున్నారు. ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికల కోసం ప్రచారం చేస్తారు. ఫిబ్రవరి 3న నల్గొండ జిల్లా మిర్యాలగూడ, 4న కరీంనగర్ జిల్లా జగిత్యాల, 5న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటిస్తారు.

ఇదిలా ఉండగా, మున్సిపల్ ఎన్నికల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొదటి రోజు 890 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. వీరిలో 382 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 258 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, 169 మంది బీజేపీ అభ్యర్థులు ఉన్నారు.

# సీఎంకు పాలన చేతగాక.. తప్పించుకునే యత్నం!

(మొదటి పేజి తరువాయి)

బీఆర్ఎస్ లో చేరారు. కేటీఆర్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన ప్రతి పైసా అప్పును సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకే వినియోగించిందని గుర్తుచేశారు. కానీ, రేవంత్‌రెడ్డి రెండేళ్లలో తెచ్చిన రూ.2.50 లక్షల కోట్ల అప్పుతో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదన్నారు. అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ సర్కారు పాలనకు వ్యతిరేకంగా అందరూ కలిసికట్టుగా పోరాడాలని, రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో గొప్ప విజయం సాధించాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రమేశ్ గతంలో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశారని, దాదాపు లక్ష ఓట్ల మెజారిటీతో గెలిచిన ఆయన 16 ఓట్ల తేడాతో ఓడిపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. పార్టీలో అందరినీ కలుపుకొని ముందుకెళ్లి, మునిసిపల్ ఎన్నికల్లో అద్భుతమైన విజయం సాధించాలని రమేశ్‌ను కోరారు


# మేడారం.. జనసంద్రం

(మొదటి పేజి తరువాయి)

సమ్మక్క రాక కోసం భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. కన్నెపల్లిలోని సారలమ్మ గుడి వద్ద ఆదివాసీ యువతులు నీటితో కడిగి ముగ్గులు వేసి ప్రత్యేక పూజలు జరిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర, ఐటిడిఎ పీవో చిత్రా మిశ్రా, అధికారులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ప్రధాన పూజారి కాక సారయ్య సారలమ్మను తీసుకొని వస్తుండగా, దారికి అడ్డంగా నినాదాలు చేస్తూ.. పొర్లు దండాలు చేస్తూ స్వాగతం పలికారు. సారలమ్మను తీసు కొస్తున్న వడ్డె కాక సారయ్య గద్దెలకు చేరుకోవడానికి పోలీసు అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ములుగు డీఎస్పీ రవీందర్ నాయకత్వంలో రోప్ పార్టీని ఏర్పాటు చేసి వడ్డెలు సురక్షితం గా గద్దెల వద్దకు రావడానికి కీలకంగా మారారు. ఆదివాసీ సంఘాల వాలంటీర్లు, తుడుందెబ్బ కార్యకర్తలు వడ్డెలకు రక్షణ కవచంగా నిలిచి కన్నెపల్లి నుంచి 3 కిలోమీటర్ల దూరంలోని మేడారం గద్దెల వరకు ముందుకు సాగారు. ప్రధాన పూజారి కాక సారయ్య, ఇతర పూజారులు సారలమ్మను గద్దెపైకి ప్రతిష్టించిన అనంతరం మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, అధికారులు పూజలు నిర్వహించారు.

# ఎయిర్‌పోర్ట్‌లను 350కి పెంచడమే లక్ష్యం

**భారత్ గ్లోబల్ ఏవియేషన్ హబ్‌గా మారాలి**
**తయారీలో స్వయం సమృద్ధి సాధిస్తాం**
**: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడ**
**-ఘనంగా వింగ్స్ ఇండియా ప్రదర్శన ప్రారంభం**




**జనవరి28(జర్నలిస్ట్ వార్త);**

ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌గా భారత్ అవతరించిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన పౌర విమానయాన ప్రదర్శన 'వింగ్స్ ఇండియా 2026'ను మంత్రి రామ్మోహన్ నాయుడు బుధవారం లాంచనంగా ప్రారంభించారు. ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-9 విమానాన్ని ఆవిష్కరించారు. జనవరి 31 వరకు జరగనున్న ఈ ప్రదర్శనలో అత్యాధునిక సాంకేతికతలు, ఎయిర్ షోలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న ఈ నాలుగో ఎడిషన్ భారత విమానయాన శక్తిని ప్రపంచానికి చాటుతుందని తెలిపారు.

దేశంలో విమానాశ్రయాల సంఖ్యను 350కి పెంచడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. భారత్‌ను గ్లోబల్ ఏవియేషన్ హబ్‌గా మారుస్తామని ప్రకటించారు. రాబోయే పదేండ్లలో భారతదేశాన్ని విమాన తయారీ రంగంలో స్వయంసమృద్ధిగా తీర్చిదిద్దాలని నిర్దేశించుకుందన్నారు. మరో 10 నుంచి 12 ఏండ్లలో పౌర విమానయాన రంగంలో భారత్ ప్రపంచానికే ఎగుమతిదారుగా ఎదిగే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విమానాల డెలివరీలో ప్రస్తుతం ఎదురవుతున్న అడ్డంకులు తొలగి, కొత్త విమానాల రాకతో దేశీయ విమానయాన రంగానికి భారీ మద్దతు లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

గతంలో విమాన ప్రయాణం ఒక విలాసంగా ఉండేదని ఇప్పుడది సామాన్యుడికి గౌరవప్రదమైన అవసరంగా మారిందన్నారు. ఉడాన్ పథకం ద్వారా మారుమూల ప్రాంతాలకు విమాన సేవలను విస్తరించడమే కాకుండా, ప్రతి 45 రోజులకు ఒక కొత్త విమానాశ్రయం నిర్మితమయ్యేలా వేగంగా మౌలిక సదుపాయాలను పెంచుతున్నామని వెల్లడించారు. భారత్‌ను కేవలం విమానాల వినియోగదారుగానే కాకుండా, విమాన విడిభాగాలు, విమానాల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ అసలు లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రాబోయే 20 ఏండ్లలో వేలాది కొత్త విమానాల అవసరం ఉంటుందని, ఆ దిశగా విమానాల నిర్వహణ, లీజింగ్, నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా విమానయాన రంగంలో మహిళా పైలట్ల సంఖ్యను 15 శాతం నుంచి 25 శాతానికి పెంచుతామన్నారు.

**20కి పైగా దేశాలు..**

నాలుగు రోజుల పాటు జరిగే ఈ మెగా ఈవెంట్‌లో 20కి పైగా దేశాల నుండి సుమారు 3,000 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ ప్రదర్శనలో భాగంగా ఎయిర్ షోలు, అత్యాధునిక విమానాల ప్రదర్శనలు, సిఇఒ రౌండ్ టేబుల్ సమావేశాలతో పాటు నిరుద్యోగ యువత కోసం ప్రత్యేకంగా ఏవియేషన్ జాబ్ ఫెయిర్‌ను కూడా నిర్వహిస్తున్నారు. జనవరి 30, 31 తేదిల్లో సాధారణ సందర్శకులను అనుమతించనున్నారు. దీనికి డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది.

**అలరించిన విన్యాసాలు..**

భారత వైమానిక దళానికి చెందిన సూర్య కిరణ్ ఏరోబాటిక్ టీమ్, బ్రిటన్‌కు చెందిన మార్క్ జెఫరీస్ బృందం అద్భుతమైన విన్యాసాలతో హైదరాబాద్ ఆకాశాన్ని రంగులమయం చేశాయి. ఎయిర్‌షో నిర్వహించే ప్రతీ రోజు నిర్వహించే ఈ విన్యాసాలు చూపరులను మంత్రముగ్దులను చేస్తున్నాయి.

# నామినేషన్లు ఘురూ

(మొదటి పేజి తరువాయి)

సమస్యతో ఇబ్బంది పడుతూనే ఉన్నాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్‌పార్టీకి అభ్యర్థుల ఎంపిక కత్తిమీద సాములా మారింది. ఆపార్టీని ముందుండి నడిపిస్తున్న ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీలో చదువుకోవడానికి వెళ్లారు. దావోస్ వాణిజ్య సదస్సుకు వెళ్లిన ఆయన అటునుంచి అటే అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యార్థిగా మారి చదువుకుంటున్నారు.

పుర పోరులో నామినేషన్ల దాఖలుకు ఈనెల 30 తుది గడువు. సీఎం రేవంత్‌రెడ్డి ఫిబ్రవరి2వ తేదీ రాష్ట్రానికి వస్తారు. ఈ దశలో అభ్యర్థుల ఎంపికపై పీసీసీ కసరత్తు చేస్తున్నది. జిల్లా ఇంచార్జి మంత్రులు ఆశావహులతో చర్చలు జరుపుతున్నారు. కీలకమైన మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో లేకపోవడం రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తుంది. అసెంబ్లీ ఉప ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికల్లో బాధ్యతలు నెత్తికెత్తుకున్న ఆయన మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ దూరాన్ని ఎందుకు పాటిస్తున్నారనే విషయం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్‌పార్టీలో సీఎం రేవంత్‌రెడ్డి ఏకఛత్రాధిపత్యం పెరిగిందనే విమర్శకుల మాటలకు చెక్‌పెట్టేందుకు పురపోరులో ఆయన తన జోక్యాన్ని స్వచ్ఛందంగా తగ్గించు కుంటున్నారనే ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఎన్నికల్లో అధికారపార్టీకి ఆశించిన ఫలితాలు రాకుంటే రేవంత్‌రెడ్డి చరిష్మా తగ్గిందనే ప్రచారం జరిగే అవకాశాలు లేకపోలేదు. ఆయన దావోస్, అమెరికా వెళ్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్‌పార్టీకి కంటిమీద కునుకు లేకుండా ప్లాన్ చేసి వెళ్లారు.

అసెంబ్లీలో ఆపార్టీ ఉపనేత టీ హరీశ్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, మాజీ ఎంపీ సంతోశ్‌రావు సహా ఒకరి తర్వాత మరొకరిని 'సిట్' విచారణకు పిలుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి అదే పెద్ద టాస్క్‌గా మారింది. మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించే పరిస్థితులు లేకుండా చేశారనే ప్రచారం జరుగుతున్నది. ఇక బీజేపీ పరిస్థితి ముందునుయ్యి, వెనుక గొయ్యి లెక్క తయారైంది. ఆపార్టీలో ఆశావహుల సంఖ్య పెరిగి, అంతర్గత కలహాలకు దారితీస్తున్నది. అనేక మున్సిపాల్టీల్లో స్థానిక ఎంపీలు జోక్యం చేసుకొని, తాము సిఫార్సు చేసిన వారికే పార్టీ టిక్కెట్ ఇవ్వాలని ప్రతిపాదనలు చేస్తున్నారు. దీనితో క్షేత్రస్థాయిలో ఆధిపత్యపోరు పీక్ స్టేజికి చేరింది. ఆపార్టీ కూడా ఇప్పటి వరకు తమ అభ్యర్థుల్ని ప్రకటించలేదు. నామినేషన్ల దాఖలుకు ఇక రెండ్రోజుల మాత్రమే గడువు ఉండటంతో అన్ని పార్టీలు హడావిడిలోనే ఉన్నాయి.

ఆశావహుల ప్రదక్షిణాలు

పుర పోరులో బరిలోకి దిగేందుకు ఆశావహులంతా ఆయా పార్టీల నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో తామే ఫలానా పార్టీ అభ్యర్థులమని స్వీయ ప్రచారం చేసుకుంటున్నారు. ఆయాపార్టీల అగ్రనేతలతో దిగిన ఫోటోలను పోస్ట్ చేస్తున్నారు. ఓటర్ల జాబితాలను కులాలవారీగా వర్గీకరించి విశ్లేషిస్తున్నారు. గెలుపోటములపై అంచనాలు వేస్తున్నారు. ఎన్నికల్లో ప్రభావం చూపే వ్యక్తులు, వివిధ వర్గాల ప్రతినిధులను కలుస్తూ బిజీగా గడుపుతున్నారు.

# మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం

(మొదటి పేజి తరువాయి)

ఆ తర్వాత 8.45 గంటలకు రాడార్ నుంచి అదృశ్యమైంది. దట్టంగా మంచు కమ్ముకోవడంతో రన్‌వే సమీపంలో వెలుతురు తక్కువగా ఉన్నదని పైలట్ తొలుత సమాచారం ఇచ్చాడు. బారామతి విమానాశ్రయంలో విమానాన్ని దింపేందుకు పైలట్ ప్రయత్నించగా అది కూలిపోయి మంటల్లో చిక్కుకుంది. నాలుగైదు పేలుడు శబ్దాలు వినిపించాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాగా ప్రమాద వార్త తెలియగానే ఎన్సీపీ (శరద్ పవార్) ఎంపీ సుప్రియా సూలే, అజిత్ సతీమణి సునేత్ర, కుమారుడు పార్థ్ భౌతికకాయాన్ని తరలించిన ఆస్పత్రికి వెళ్లారు.

**నేడు అంత్యక్రియలు**

విమాన ప్రమాదంలో అజిత్ పవార్ చనిపోయిన విషయాన్ని పౌర విమానయాన శాఖ డైరెక్టర్ జనరల్ (డీజీసీఏ) ధృవీకరించింది. విమానంలో ఇద్దరు వ్యక్తులు (ఒక పీఎస్‌ఓ, ఒక అటెండెంట్), ఇద్దరు విమాన సిబ్బంది (పైలట్, ఫస్ట్ ఆఫీసర్) ఉన్నారని తెలిపింది. విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) బృందం విచారణ జరుపుతోంది. కాగా విమాన ప్రమాదంలో మరణించిన అజిత్ పవార్ భౌతికకాయానికి గురువారం ఉదయం 11 గంటలకు బారామతిలోని విద్యా ప్రతిష్టాన్ మైదానంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరుగుతాయి. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా హాజరవుతారని తెలుస్తోంది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు కూడా వస్తారని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలిపింది. అజిత్ పవార్ మృతికి సంతాప సూచకంగా మహారాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30వ తేదీ వరకూ మూడు రోజుల సంతాప దినాలు ప్రకటించింది. ఈ సమయంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని అవనతం చేస్తారు. అధికారిక కార్యక్రమాలను నిర్వహించరు.

కేంద్ర మంత్రి ఏమన్నారంటేఉ.

ప్రమాద సమయంలో బారామతి విమానాశ్రయంలో వెలుతురు తక్కువగా ఉన్నదని పైలట్ సమాచారం ఇచ్చారని, రన్‌వే కనిపించడం లేదని చెప్పారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానం గాలిలో కొంతసేపు చక్కర్లు కొట్టిందని, ఆ తర్వాత రెండోసారి ల్యాండింగ్‌కు ప్రయత్నించినప్పుడు రన్‌వే కన్పిస్తుందా అని ఏటీసీ అడిగిందని, పైలట్ సానుకూలంగా స్పందించడంతో అనుమతి ఇచ్చిందని వివరించారు. అయితే ఆ వెంటనే విమానం కూలిపోయిందని అన్నారు. సమగ్ర దర్యాప్తు కోసం డీజీసీఏ, ఏఏఐబీ బృందాలు ఇప్పటికే పూనే చేరుకున్నాయని చెప్పారు. కాగా తాము ఆపదలో ఉన్నామని తెలియజేసే మేడే కాల్స్ ఏమీ పైలట్ల నుంచి రాలేదని డీసీసీఏ అధికారులు తెలిపారు.

**పలువురి సంతాపం**

అజిత్ పవార్ మృతిపై పలువురు నేతలు తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేసి సంతాపాన్ని ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధికి అజిత్ ఎంతో కృషి చేశారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. ఈ సమయంలో తన ఆలోచనలు ఆయన కుటుంబంతోనే ఉంటాయని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. అట్టడుగు స్థానం నుంచి ఉన్నత స్థానానికి ఎదిగిన ప్రజా నాయకుడిగా అజిత్ పవార్ ఎప్పటికీ ప్రజల గుండెల్లో ఉండిపోతారని అన్నారు. మృతుల కుటుంబాలకు ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలు పార్టీల నేతలు అజిత్ పవార్ మృతికి సంతాపం తెలియజేశారు. ప్రమాద ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి షిండే, పలువురు రాష్ట్ర నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై విచారణ జరుపుతామని ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తెలిపారు.

### సాంకేతిక సమస్యలు లేవు

**: వీఎస్ఆర్ వెంచర్స్ వివరణ**

ప్రమాదానికి గురైన విమానంలో సాంకేతిక సమస్యలేవీ తలెత్తలేదని వీఎస్ఆర్ వెంచర్స్ సంస్థ యజమాని వీకే సింగ్ తెలిపారు. విమానాల ఫిట్‌నెస్‌ను ఎప్పటికప్పుడు పరీక్షిస్తామని ఆయన చెప్పారు. విమానాన్ని నడిపిన పైలట్లు అనుభవజ్ఞులని అంటూ ఇన్ కమాండ్‌గా కెప్టెన్ సుమిత్ కపూర్‌కు 16 వేల గంటలు, కో పైలట్ కెప్టెన్ శాంభవి పాఠక్‌కు 1500 గంటల అనుభవం ఉన్నదని వివరించారు.

**'మీ విశ్వసనీయ ప్రభుత్వం' : అజిత్ చివరి మాటలు**

ప్రమాదానికి గురవడానికి ముందు చివరిసారిగా అజిత్ పవార్ సామాజిక మాధ్యమంలో పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలను ఆయన ఆ పోస్టులో వివరించారు. 'మీ విశ్వసనీయ ప్రభుత్వం' పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నదని తెలిపారు.

**కుట్ర లేదు : శరద్ పవార్**

అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం కేవలం ఒక ప్రమాదమేనని, అందులో ఎలాంటి కుట్ర లేదని, ఈ ఘటనను రాజకీయాల్లోకి లాగవద్దని ఎన్‌సిపినేత శరద్ పవార్ స్పష్టం చేశారు. ఆయన మృతి మహారాష్ట్రకు పెద్ద షాక్ అని వ్యాఖ్యానించారు.

# ముల్కనూరులో ఘనంగా
# సమ్మక్కసారలమ్మ జాతర ప్రధాన ఘట్టం







**భీమదేవరపల్లి/జనవరి28 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో ప్రసిద్ధ సమ్మక్కసారలమ్మ జాతర ప్రధాన ఘట్టం బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా ప్రారంభమైంది. గత 44 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ జాతర గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది.

జాతరలో భాగంగా బుధవారం కోయ పూజారి సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజనులు సారలమ్మను గద్దెపైకి తీసుకెళ్లే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పుల చప్పుళ్లు, కోలాటాల నృత్యాలు, శివసత్తుల పునకాలతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. సారలమ్మ గద్దెల వద్దకు చేరుకునే సమయంలో భక్తులు జైకారాలతో ఆ ప్రాంతాన్ని మార్మోగించారు. ఇప్పటికే జాతర ప్రాంగణంలో గోవిందరాజులు, పగిడిద్ద రాజులను సంప్రదాయ రీతిలో గద్దెలపై ప్రతిష్ఠించారు. దీంతో జాతర మరింత శోభాయమానంగా మారింది. చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా ఇతర మండలాలు, జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహక కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. తాగునీరు, వైద్య శిబిరాలు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, రవాణా వంటి సౌకర్యాలను అందుబాటులో ఉంచారు. అలాగే భద్రతా పరంగా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ జక్కుల ఐలయ్య, పోలీస్ సీఐ పులి రమేష్, ఎస్ఐలు రాజు, దివ్య, ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. సమ్మక్కసారలమ్మ జాతర విజయవంతంగా కొనసాగేందుకు భక్తులు సహకరించాలని నిర్వాహకులు కోరారు. జాతర ముగిసే వరకు సంప్రదాయాలు, నియమాలను పాటిస్తూ శాంతియుతంగా పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

## భాస్కర్ రావు చేతుల మీదుగా వాటర్ ప్లాంట్ పునఃప్రారంభం





**భీమదేవరపల్లి/జనవరి28 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలం, గట్లనర్సింగాపూర్ గ్రామంలో కావేరి భాస్కర్ రావు చారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను బుధవారం ఘనంగా పునఃప్రారంభించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను గుర్తించిన కావేరి సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర్ రావు, రూ.5,50,000 తన స్వంత ఖర్చులతో వెచ్చించి ప్లాంట్‌ను పునర్నిర్మాణం చేయించారు. అనంతరం తన చేతుల మీదుగా వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్, ఉప సర్పంచ్ బొడిగె శ్రీనివాస్, వార్డు సభ్యులు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ, రానున్న ఐదు సంవత్సరాల్లో గట్ల నర్సింగాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఆయన మాటలతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మల్లన్న గండి వద్ద సారాలమ్మ ను గద్దె మీదకు తీసుకు వచ్చిన పూజారులు

**. సారాలమ్మకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు**





**స్టేషన్ ఘన్ పూర్/జనవరి 28 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని తాటికొండ, జిట్టెగూడెం గ్రామ పంచాయతీ ల పరిధిలో మల్లన్న గండి రిజర్వాయర్ వద్ద ఉన్న సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం అయినది. బుధవారం జాతర గౌరవ అధ్యక్షుడు చల్లా సుధీర్ రెడ్డి, తాటికొండ, జిట్టె గూడెం సర్పంచ్ లు మారపాక సుజనా శ్రీనివాస్, బానోతు బాలు నాయక్, ఉప సర్పంచ్ లు ఎడమ కట్టమల్లు,లునావత్ రజిత రవీందర్ ఆధ్వర్యంలో కోయా పూజారులు అత్యంత వైభవంగా వనం నుండి శ్రీ సారాలమ్మ దేవతను గద్దె మీదకు తీసు కువచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చు కున్నారు. జాతర ప్రాంగణం నుంచి మల్లన్న గండి రిజర్వాయర్ వరకు భక్తులు పెద్దసంఖ్యలో గుడా రాలు వేసుకొని అక్కడే వంటలు చేసుకుంటున్నా రు. భక్తుల సౌకర్యార్థం వివిధ రకాల దుకాణాలు జాతరప్రాంగణంలో వెలిసాయి.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నిసౌకర్యాలు కల్పిం చారు. ఈ కార్యక్రమంలో రాపోలు మధుసూదన్ రెడ్డి, చల్లా రాజిరెడ్డి, బొంకూరి యాదగిరి, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ రాష్ట్ర నాయకుడు గట్టు ప్రసాద్ బాబు మృతి

**. అంతిమ యాత్రలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర నేతలు**



**స్టేషన్ ఘన్పూర్/జనవరి 28 (జర్నలిస్ట్ వార్త:** స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో టీడీపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు, టిడిపి ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు, కూడా మాజీ చైర్మన్ గట్టు ప్రసాద్ బాబు ఈ నెల 26 న మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న తెలంగాణ తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, పొలి ట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, టీడీపీ సీనియర్ నాయకులు, టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి బుధవా రం గట్టు ప్రసాద్ బాబు స్వగృహం కు వచ్చి వారి

పార్థివ దేహానికి పూలమాల వేసి,పార్టీ కండువా కప్పి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బక్కని నర్సింహులు , నన్నూరి నర్సిరెడ్డి మాట్లా డుతూ, టీడీపీ పార్టీ కోసం గట్టు ప్రసాద్ బాబు ఎంతో నిబద్ధత తో పని చేశారని, అలాంటి గొప్ప నాయకున్ని ఈరోజు మనం కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు.మేము వరంగల్లో పార్టీ కార్యక్రమాలకు ఎప్పుడు వచ్చినా కూడా ప్రసాద్ బాబు పార్టీ మీటింగుల్లో చాలా చురుకుగా ఉండే వారని,అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం వ్యక్తిగతంగా మాకు అటు టీడీపీ పార్టీకి తీరని లోటుగా భావిస్తున్నామని,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ అంతిమయాత్రలలో స్టేషన్ ఘన పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట రజినీకాంత్,

జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి , బండి పుల్లయ్య,బిసి సెల్ అధ్యక్షు డు శ్రీపతి సతీష్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలంపల్లి అశోక్ ,వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ అర్చన పెల్లి విద్యాసాగర్ రావు,టిఎన్ యూఎస్ రాష్ట్ర అధ్య క్షుడు ముంజ వెంకట్రాజ్యం గౌడ్ , భువనగిరి పార్లమెంటుఅధ్యక్షుడు కృష్ణమాచారి, బాలకృష్ణ , జివిల్ శ్రీధర్, సురేఖ , రాష్ట్ర నాయకులు బైరపాక ప్రభాకర్, నరేష్ నాయక్, జయశంకర్, మండల పార్టీ అధ్యక్షుడు మాదిరెడ్డి ధర్మారెడ్డి, ఆరూరి రాజు, మేకల రమేష్ యాదవ్, కాసర్ల ఏలియా, కలకోట రమేష్, కొట్టే దామోదర్, అన్ని మండలా ల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చుంచుబందం తండలో గుడుంబా స్థావరంపై పోలీసుల దాడి.

**-200 లీటర్ల బెల్లంపానకం ధ్వంసం.**



**బయ్యారం/జనవరి 28. (జర్ణలిస్ట్ వార్త);** మండలంలో కోయగూడెం గ్రామపంచాయతీ చుంచుబందం తండలో గుడుంబా స్థావరంపై పోలీసులు బుధవారం దాడి చేశారు.గార్ల బయ్యారం సీఐ ఎల్.రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడిలో పది లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడంతో పాటు 200 లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేశారు.గుడుంబా నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.ఈ దాడిలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రయివేట్ టీచర్స్ యూనియన్ క్యాలెండరు ఆవిష్కరణ.

**-జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతి.**



**బయ్యారం/ జనవరి 28(జర్ణలిస్ట్ వార్త);** ప్రయివేట్ టీచర్స్ యూనియన్ క్యాలెండరు ఆవిష్కరించిన జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతివెంకట కృష్ణ.డిఆర్ విద్యా సంస్థలు (జూనియర్ కాలేజెస్)సౌజన్యంతో రూపు దాల్చిన మహబూబాబాద్ జిల్లా ప్రయివేట్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండరును బయ్యారం జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ ఆవిష్కరించినట్లు డిఆర్ కళాశాలల కెమిస్ట్రీ అధ్యాపకులు పోతుగంటి శ్రీనివాస్ తెలిపారు.మహబూబాబాద్ ప్రయివేట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండు మురళి,బయ్యారం మండల ప్రముఖ పాత్రికేయులు నాయిని ఇంద్రారెడ్డి పాల్గొన్నారు...

# సుద్దరేవు గ్రామంలో రైతుభీమా క్లైయిమ్ పరిశీలన.

**-మండల వ్యవసాయ అధికారి కే.రాజు.**



**బయ్యారం/ జనవరి 28(జర్ణలిస్ట్ వార్త);** సుద్దరేవు గ్రామానికి చెందిన రైతు మోకాళ్ల జంపయ్య అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో రైతుభీమా పథకం కింద క్లెయిమ్ ప్రక్రియ ఎంక్వయిరీ కోసం బుధవారం బాధిత కుటుంబాన్ని మండల వ్యవసాయ అధికారి కే.రాజు స్వయంగా వెళ్లి క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా మరణించిన రైతు కుటుంబ సభ్యులతో మాట్లాడి, అవసరమైన పత్రాల సేకరణ, ముఖ్యంగా మరణ ధృవపత్రం జారీ ఆలస్యానికి సంబంధించిన విషయాలను తెలుసుకున్నారు.

రైతుభీమా క్లెయిమ్ వేగంగా పూర్తి చేయడానికి కావలసిన సహకారాన్ని అందిస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

రైతుభీమా పథకానికి అర్హత కలిగిన పట్టాదారు రైతు మరణించిన వెంటనే ఆ సమాచారం సదరు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు తెలియజేస్తే, క్లెయిమ్ ఫైలు తక్షణమే ప్రాసెస్ చేయడానికి వీలవుతుందని తెలిపారు.రైతుభీమా పథకం కింద మరణించిన రైతు కుటుంబానికి ప్రభుత్వం 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుందని ఇది బాధిత కుటుంబానికి ఎంతో మద్దతు అవుతుందని తెలియజేశారు.

# గ్రామాభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత

**ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరంలో సందేశం**






**ధర్మసాగర్ / జనవరి హనుమకొండ బ్యూరో28(జర్నలిస్ట్ వార్త):** గ్రామాభివృద్ధి సమగ్రంగా సాగాలంటే గ్రామస్తులందరూ బాధ్యతతో భాగస్వాములుగా మారాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. రాజ్‌కుమార్ తెలిపారు. ఎల్కుర్తి గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం మూడో రోజులో భాగంగా బుధవారం గ్రామంలో విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఒకటో వార్డు, నాలుగో వార్డు పరిధిలోని దేవాలయాల చుట్టుపక్కల ప్రాంతాలు, వీధులు, అలాగే ప్రధాన రహదారి ఇరువైపులా పేరుకుపోయిన చెత్త, చెదారం, పిచ్చి మొక్కలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తొలగించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరిశెట్టి సుధాకర్, బెరే మధుకర్, వార్డ్ మెంబర్ కొలిపాక స్వామి, గ్రామ పెద్దలు పాల్గొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలను ప్రశంసించారు. అవగాహన సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ (కో-ఎడ్యుకేషన్), హనుమకొండకు చెందిన ఆంగ్ల ఉపన్యాసకులు అరుణ్ ప్రభాత్ మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇతర విద్యార్థుల కంటే ప్రత్యేకత కలిగినవారని పేర్కొన్నారు. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా స్వచ్ఛందంగా సేవ చేయడమే ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల నిజమైన గుర్తింపని అన్నారు.గ్రామాల్లో పరిశుభ్రతపై అవగాహన, మూఢనమ్మకాల నిర్మూలన, నిరక్షరాస్యత నివారణ వంటి అంశాల్లో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. రాజ్‌కుమార్‌తో పాటు కళాశాల అధ్యాపకులు రాజేంద్రప్రసాద్, ప్రసాద్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## జగ్గుతండా పంచాయతీలో పెన్షన్ల పంపిణీ.



**బయ్యారం/జనవరి 28(జర్ణలిస్ట్ వార్త);**జగ్గుతండా పంచాయతీగా ఏర్పడిన తర్వాత పంచాయతీలో ప్రభుత్వం అందించే పెన్షన్లు ఇవ్వలేదు. పంచాయతీలో ఉన్న వృద్ధులు వికలాంగులు,వితంతువులు ఒంటరి మహిళలు బయ్యారంలో పోస్ట్ ఆఫీస్ లో పెన్షన్లు తీసుకోవడంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని గమనించిన సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ పంచాయతీలో ఒక రోజు పెన్షన్ ఇస్తామని ఎలక్షన్ లో మాటిచ్చి బుధవారం నిలబెట్టుకున్నారు.దీనికోసం పంచాయితీలో ఇంటర్నెట్ వైఫై కలెక్షన్ ఏర్పాటు చేసి పెన్షన్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి, వార్డు సభ్యులు ఈసం పావని,బానోత్ స్వాతి, పంచాయతీ సెక్రెటరీ ఉషా,పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మేడారం జాతర..

### స్కూళ్లకు సెలవులు ఇవ్వాలని డిమాండ్లు...!

### -ప్రభుత్వ నిర్ణయంపై ఉత్కంఠ.



**బయ్యారం/జనవరి 28 (జర్నలిస్ట్ వార్త);**
మేడారం మహాజాతరకు సెలవులు ప్రకటించాలని మండలంలో డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు జరగనున్న మహాజాతరకు మండల వ్యాప్తంగా కుటుంబ సమేతంగా భక్తులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.ఈ నేపథ్యంలో పాఠశాలలకు సెలవులు ఇవ్వాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జాతర కావడంతో హాలిడేస్ ప్రకటించాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.అయితే ఇప్పటివరకు ఈ విషయంపై ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదు. నేడో,రేపో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంటుందో లేదో అని మండలంలో చర్చానీయాంశంగా మారింది.

## నామాలపాడు ఏకలవ్య మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.

### -ప్రిన్సిపల్ అశోక్ కుమార్.



**బయ్యారం/జనవరి 28. (జర్ణలిస్ట్ వార్త);**
బయ్యారం మండలం నామాలపాడు ఏకవల్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రవేశానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్కూల్ ప్రిన్సిపల్ అశోక్ కుమార్ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీబీఎస్ స్సి అనుబంధంగా ఉన్న స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) వర్గానికి చెందిన ఐదవ తరగతి చదువుతున్న అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు 31మార్చి2013 నుండి 31 మార్చి 2016 మధ్య జన్మించి ఉండాలన్నారు. దివ్యాంగులైన పిల్లలకు రెండు సంవత్సరాల వయో సడలింపు ఉంటుందని వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో 2లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో 1.50లక్షలకు మించకూడదన్నారు.20 ఫిబ్రవరి 2026 తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.ఆరవ తరగతిలో 60సీట్లకు గాను 30సీట్లు బాలురకు, 30సీట్లు బాలికలకు కేటాయించబడుతాయన్నారు.కేంద్ర ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు




**రాయపర్తి/జనవరి 28(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బోల్లెపల్లి యాదగిరి తల్లి ఇటీవల ఆనారోగ్యంతో మరణించగా బుదవారం ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాలమ్మహరి సింగ్,ఉల్లెంగుల నర్సయ్య,రెంటాల గోవర్ధన్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్,ఊకల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బూడిద రవి,డీజే శ్రీను,పీరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట గ్రామ సర్పంచ్ కు ఘన సన్మానం.

### -శుభాకాంక్షలు తెలిపిన పోతుగంటి శ్రీనివాస్.



**బయ్యారం/ జనవరి 28(జర్ణలిస్ట్ వార్త);**
ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్తపేట గ్రామ సర్పంచ్ గా విజయం అందుకొని పదవి బాధ్యతలు చేపట్టిన భూక్యా ప్రవీణ్ నాయక్ కు బయ్యారం మండలానికి చెందిన పోతుగంటి శ్రీనివాస్ బుధవారం సన్మానించారు.శ్రీనివాస్ బెంగళూరులో రసాయన శాస్త్రం లెక్చరర్ గా పనిచేస్తున్నారు.బయ్యారం వచ్చిన సందర్బంగా మార్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్బంగా గ్రామాభివృద్ధికి పాటుపడేలా నిరంతరం కృషి చేయాలనీ వారు కోరారు.వారి వెంట ఇంద్ర రెడ్డి ఉన్నారు.

## సమగ్ర కుల గణన సర్వే డేటా ఎంట్రీ డబ్బులు చెల్లించాలని ఎంపీడీఓ కి వినతి.



**బయ్యారం/ జనవరి 28(జర్ణలిస్ట్ వార్త)!**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల, ఆర్థిక,రాజకీయ సర్వే సంబంధించిన వివరాలు మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సేకరించారు.ఆ సర్వే సంబందించిన డేటా ఎంట్రీ ఆన్ లైన్ చేసిన వాటికి సంబంధించిన డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బయ్యారం ఎంపీడీవో దీపిక కు డేటా ఎంట్రీ ఆపరేటర్లు వినతి పత్రం ఇచ్చారు.సమగ్ర కుల గణన సర్వే అప్లికేషన్స్ డేటా ఎంట్రీ చేసిన 15 మందికి సంబంధించిన రుసుము రెండు సంవత్సరాలు కావస్తున్న డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని,ఈ విషయంపై గతంలో మండల అభివృద్ధి అధికారిని,కలెక్టర్ ని కలిసి మా సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లిన కానీ ఆ సమస్యకు పరిష్కారం చూపలేదు.డబ్బుల చెల్లింపులు విషయంలో కాలయాపన చేయకుండా డేటా ఎంట్రీ చేసిన వారికీ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు,ఇమ్మడి మానస,నేతకాని రవికుమార్,కావేటి కార్తిక్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలతో యువతలో క్రీడాస్ఫూర్తి

### ఎంపీడీవో ఏ. శ్రీధర్ రాజు






**తల్లాడ/జనవరి28(జర్నలిస్ట్ వార్త):**
తల్లాడ మండలంలోని అంబేద్కర్ నగర్‌లోని డాన్ బాస్కో స్కూల్ ఆవరణలో తల్లాడ మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ ఎంపీడీవో ఏ. శ్రీధర్ రాజు మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, సహనం, సమిష్టి భావం అలవడతాయని తెలిపారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాలను మెరుగుపర్చుకునేందుకు ఇటువంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై, మండల విద్యాధికారి (ఎంఈఓ), ఎంపీఓ, డాన్ బాస్కో స్కూల్ ప్రిన్సిపాల్, అంబేద్కర్ నగర్ సర్పంచ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ విద్యార్థి కార్తీక్ జాతీయ సాఫ్ట్బాల్ పోటీలకు తెలంగాణ జట్టులో ఎంపిక



**ధర్మసాగర్, /జనవరి హనుమకొండ బ్యూరో28 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కార్తీక్ జిల్లా, రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరుస్తూ మార్చి మొదటి వారంలో చతిస్గఢ్ రాష్ట్రంలో జరగబోయే జాతీయస్థాయి చాంపియన్షిప్ లో తెలంగాణ రాష్ట్ర జట్టులో సభ్యుడిగా ఎంపిక అయ్యారు.కార్తీక్ ఈ జాతీయ పోటీలలో పాల్గొనడానికి ధర్మసాగర్ గ్రామ యువత, పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారం అందింది. గ్రామ యువ నాయకుడు ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో చంద్రశేఖర్, ప్రశాంత్, మాచర్ల కుమార్, నక్క శీను, కొలిపాక అశోక్ కౌశిక్ మరియు 4వ వార్డు మెంబర్ భానుచందర్, 14వ వార్డు మెంబర్ రఘు తదితరులు "క్రీడలకు భరోసా" సదస్సును నిర్వహించి, కార్తీక్ కు స్పోర్ట్స్ షూస్ మరియు మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.అదేవిధంగా, పాఠశాల పూర్వ విద్యార్థి మరియు భారత రాష్ట్ర సమితి నాయకుడు గుడి వెనుక దేవేందర్ తన తోటి పదవ తరగతి మిత్రులు చిలక రవీందర్, జలంధర్ సమక్షంలో కార్తీక్ కు 5,000 రూపాయల అదనపు ఆర్థిక సహాయం అందజేశారు. సదస్సులో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షత వహించి, ఉపాధ్యాయులు కవిత, రాజమ్మ, రామకృష్ణ, రమ్యశ్రీ, మరియు విద్యార్థులు కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు పాఠశాల విద్యార్థుల క్రీడలు, సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాల కోసం గ్రామ యువత, పూర్వ విద్యార్థులుగా పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## విద్యార్థుల మధ్య జాయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**వైరా/జనవరి 28 (జర్నలిస్ట్ వార్త):**
మండల పరిధిలోని విజ్ఞాన్ స్కూల్‌లో గ్రామీణ వైద్యులు విసనపల్లి కృష్ణగ్రేస్ దీన దంపతుల కుమార్తె జాయ్ జన్మదిన వేడుకలు విద్యార్థుల మధ్య ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రుంజ దిలీప్, దీపక్ ఆధ్వర్యంలో జాయ్ కేక్ కట్ చేసి, విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు. చిన్నారుల హర్షధ్వానాలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దిలీప్ మాట్లాడుతూ, విద్యార్థుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరపడం సానుకూల భావోద్వేగాలను పెంపొందిస్తాయని, ఇలాంటి కార్యక్రమాలు పిల్లలలో స్నేహభావం, సమానత్వాన్ని పెంచుతాయని అన్నారు. జాయ్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వాదం అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని జాయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## నిబద్ధత గల నాయకుడికి చివరి వీడ్కోలు

### - గట్టు ప్రసాద్ బాబు అంత్యక్రియల్లో పార్టీ నేతల నివాళులు

**ధర్మసాగర్ / జనవరి హనుమకొండ బ్యూరో 27 (జర్నలిస్ట్ వార్త):**
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కూడా చైర్మన్ కీ.శే. గట్టు ప్రసాద్ బాబు అనారోగ్యంతో 26 జనవరి 2026న స్వర్గస్థులయ్యారు. ఆయన అంత్యక్రియలు బుధవారం ఘనంగా నిర్వహించబడ్డాయి, పార్టీ నాయకులు, మాజీ ఉద్యోగులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, సీనియర్ నేతలు, టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి ముఖ్యంగా పాల్గొన్నారు. వారు స్వగృహానికి చేరి పార్థివ దేహానికి పూలమాలలు వేసి, పార్టీ కండువా కప్పి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన పార్టీ నాయకులు గట్టు ప్రసాద్ బాబు పార్టీ కోసం ఎంతో నిబద్ధతతో పనిచేసిన నాయకుడు అని గుర్తు చేశారు. వరంగల్ జిల్లాలో పార్టీ



కార్యక్రమాలలో ఎప్పుడూ చురుకుగా పాల్గొని, మీటింగులలో ముందుండే నాయకుడిగా ప్రసాద్ బాబు గుర్తుండిపోతారని తెలిపారు.వారు ఇంకా చెప్పారు, ఇలాంటి నాయకుడిని కోల్పోవడం వ్యక్తిగతంగా మరియు పార్టీకి తీరని లోటు, అలాగే గట్టు ప్రసాద్ బాబు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము అని.

ఈ అంతిమ యాత్రలో నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట రజినీకాంత్, క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి, బండి పుల్లయ్య, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీపతి సతీష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలంపల్లి అశోక్, పార్లమెంట్ కన్వీనర్ అర్చన పెల్లి విద్యాసాగర్ రావు, టి ఎన్ యు ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముంజ వెంకట్రాజ్యం గౌడ్, భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణమాచారి, బాలకృష్ణ అభిమాన సంఘం కన్వీనర్ జి.ఎల్. శ్రీధర్, వర్ధన్నపేట ఇంచార్జ్ మరియా సురేఖ, రాష్ట్ర నాయకులు బైరపాక ప్రభాకర్, నరేష్ నాయక్, జయశంకర్, మండల పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి ధర్మారెడ్డి, బుక్క రామచంద్రయ్య, ఆరూరి రాజు, మేకల రమేష్ యాదవ్, కాసర్ల ఏలియా, కలకోట రమేష్, మాజీ ఉపాధ్యక్షులు కొట్టే దామోదర్, ఉమ్మడి వరంగల్, జనగాం జిల్లాల పార్టీ నాయకులు, వివిధ మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు

# అశ్వాపురంలో జాతీయ ప్రాధాన్య ఆక్సిజన్18 ప్లాంట్

## రూ.160 కోట్లతో 100 కిలోల సామర్థ్యం -కిలో ధర రూ.30 లక్షలు!

**భద్రాద్రి కొత్తగూడెం /జనవరి 28 (జర్నలిస్ట్ వార్త):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రం మరో ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి ప్రాజెక్ట్‌కు వేదిక కానుంది. ఇప్పటికే ఉన్న భారజల (హెవీ వాటర్) ప్లాంట్‌కు అనుబంధంగా, అత్యంత విలువైన ఆక్సిజన్18 ఉత్పత్తి ప్లాంట్ను ఏర్పాటు చేయనున్నారు.

సుమారు రూ.160 కోట్ల వ్యయంతో, 100 కిలోల ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ప్లాంట్‌ను నిర్మించనున్నారు. ఈ నెల జనవరి 31న భారత అణుశక్తి కమిషన్ (ఏఈసీ) ఛైర్మన్ అజిత్‌కుమార్ మొహంతి ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు.



ఈ ప్లాంట్ ద్వారా దేశీయ అవసరాలు తీరడమే కాకుండా, ఆక్సిజన్18ను విదేశాలకు ఎగుమతి చేసే అవకాశాలు కూడా ఏర్పడనున్నాయని అధికారులు తెలిపారు. దీనివల్ల కేంద్రానికి భారీగా ఆదాయం వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

**రెండో ప్లాంట్- తొలి ప్రాజెక్ట్ ఘన విజయం**

ఇప్పటికే 2022లో అశ్వాపురంలో రూ.50 కోట్ల వ్యయంతో 10 లీటర్ల సామర్థ్యంతో తొలి ఆక్సిజన్18 ప్లాంట్ను ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా అమెరికా, ఆస్ట్రేలియా, చైనా, ఇజ్రాయెల్, రష్యాల తర్వాత ఆక్సిజన్18 ఉత్పత్తి చేసే ఆరో దేశంగా భారత్ అవతరించింది. ప్రస్తుతం ఆ ప్లాంట్ విజయవంతంగా పనిచేస్తోంది. దాని ఫలితంగానే ఇప్పుడు భారీ సామర్థ్యంతో రెండో ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

**క్యాన్సర్ చికిత్సలో కీలక పాత్ర**

ఆక్సిజన్ ఐసోటోపుల్లో 16, 17, 18 రకాలు ఉండగా, సాధారణ నీటిలో ఆక్సిజన్18 కేవలం 0.2 శాతం మాత్రమే ఉంటుంది. ప్రత్యేక శాస్త్రీయ విధానాల ద్వారా దీన్ని 95.5 శాతం వరకు శుద్ధి చేస్తారు. ప్రత్యేకంగా క్యాన్సర్ నిర్ధారణ, చికిత్సలో ట్రేసర్‌గా ఆక్సిజన్18 కీలక పాత్ర పోషిస్తోంది. ఇటీవల అమెరికా, ముంబైలో జరిగిన పరిశోధనల్లో దీని ప్రాధాన్యత మరింత స్పష్టమవడంతో, వైద్య, శాస్త్రీయ రంగాల్లో దీని వినియోగం వేగంగా పెరుగుతోంది.

**కిలో ధర లక్షల్లో**

ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో ఒక గ్రాము ఆక్సిజన్18 ధర రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు ఉంది. అశ్వాపురంలో 100 కిలోల సామర్థ్యంతో ప్లాంట్ ప్రారంభమైతే దేశీయ అవసరాలు తీరడమే కాకుండా, భారీ ఎగుమతుల ద్వారా కేంద్రానికి ఆదాయం వచ్చే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

# మండల స్థాయిలో గోపాల్ మిత్ర సేవలను సమర్థవంతంగా నిర్వహించేందుకు గోపాలమిత్ర





**తల్లాడ/జనవరి 28(జర్నలిస్ట్ వార్త);** మండల పరిధిలోనూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కమిటీ అధ్యక్షుడిగా టి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎన్. బాబురావు, ప్రధాన కార్యదర్శిగా జి. రమేష్, సహాయ కార్యదర్శిగా డి. దాసు, కోశాధికారిగా డి. తిరుపతిరావు, నియమితులయ్యారు. గౌరవ అధ్యక్షులు, సలహాదారులుగా ఆర్. లక్ష్మణరావు ఉన్నారు. గోపాల మిత్రుల సమస్యల పరిష్కారం పాడి రైతులకు మెరుగైన సేవలు అందించడమే కాకుండా గోపాలమిత్రులు అనేక సమస్యలతో సతమాతమవుతున్నారని ఆ అంశాలు తీర్చుట కొరకు నేను ముందుంటానని అధ్యక్షుడిగా ఎన్నికైన టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

# మున్సిపల్ ఎన్నికల సమరానికి సర్వం సిద్ధం

## నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







**వర్ధన్నపేట/జనవరి28(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీలకు ఎన్నికల నగారా మోగడంతో నామినేషన్ల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా సాగేలా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. బుధవారం జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ప్రీ స్క్రూటినీ , హెల్ప్ డెస్క్ విభాగాలను సందర్శించి, పోటీ చేసే అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి అవసరమైన పత్రాలు, వార్డు రిజిస్టర్ల లభ్యతను ఆర్ వోలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కనీస వసతులు కల్పించాలని సూచించారు. స్క్రూటినీ సమయంలో రద్దీ పెరిగితే ఇబ్బందులు కలగకుండా బయట షామియానాలు వేసి, ఒక్కొక్కరిని లోపలికి అనుమతించేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నేటి నుండి ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని, తదుపరి ప్రక్రియలు ముగిసిన తర్వాత వచ్చే నెల 11న పోలింగ్ నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత, ఆర్డీఓలు సుమా, ఉమారాణి, మున్సిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, తహసిల్దార్ విజయ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు యాకయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి






**వర్ధన్నపేట/జనవరి 28(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ తండ్రి బిర్రు యాకయ్య ఐదవ రోజు స్మారక కార్యక్రమం బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇటీవల మృతి చెందిన యాకయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో గ్రామంలోని సమాధి వద్దకు చేరుకున్నారు.క్రైస్తవ సంప్రదాయం ప్రకారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో, సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి, పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా స్థానిక పాస్టర్ రెవరెండ్ ప్రకాష్ , పాస్టర్ సుమన్, పర్వతగిరి మండల పాస్టర్ల సంఘం నాయకులు తిమోతి దైవ వాక్యాన్ని పఠించారు.మరణం తర్వాత నిత్యజీవం గురించి, దేవుని కృప గురించి వారు అందించిన వాక్యోపదేశం అక్కడి వారిని ఆలోజింపజేసింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని బిర్రు మహేందర్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు .

# వర్ధన్నపేటలో మొదలైన కందువల జాతర

## మున్సిపల్ ఎన్నికల వేళ రసవత్తరంగా మారిన రాజకీయం

**వర్ధన్నపేట/జనవరి 28 (జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి వర్ధన్నపేట నియోజకవర్గంపై పడింది. త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఇక్కడ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ప్రధాన పార్టీల మధ్య మొదలైన ఈ 'కందువల జాతర' నియోజకవర్గంలో ఎటు చూసినా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తిరిగి గులాబీ గూటికి చేరుతుండటం ఈ పరిణామాల్లో అత్యంత కీలకమైన అంశం. సుమారు 500 కార్ల భారీ ర్యాలీతో, వేలాది మంది అనుచరులతో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌కు తరలివెళ్లిన ఆరూరి రమేష్, కేసీఆర్, కేటీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవడం నియోజకవర్గంలో ఒక పెద్ద రాజకీయ ప్రకంపనగా మారింది. ఈ భారీ బలప్రదర్శన కేవలం ఒక పార్టీ మార్పు మాత్రమే కాదని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తన పట్టును నిరూపించుకోవడానికి ఆరూరి వేసిన బలమైన ఎత్తుగడగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

మరోవైపు, నియోజకవర్గంలో పట్టు కోల్పోకుండా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వయంగా రంగంలోకి దిగడం విశేషం. ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వర్ధన్నపేట మాజీ ఎంపీటీసీ గుజ్జ వీరన్న వంటి నేతలు టీఆర్ఎస్‌లో చేరడం ద్వారా విపక్షాలకు గట్టి సవాల్ విసిరారు. అయితే, అధికార పక్షం కూడా ఏమాత్రం తగ్గడం లేదు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




తనదైన శైలిలో వ్యూహరచన చేస్తూ ఇతర పార్టీల నుండి కీలక నేతలను ఆకర్షిస్తున్నారు. ప్రముఖ విద్యావేత్త దామోదర్‌ను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం ద్వారా, మేధావుల, విద్యావంతుల మద్దతును కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.

ఒక పార్టీ నుంచి మరో పార్టీకి, ఆ పార్టీ నుంచి ఈ పార్టీకి నేతల వలసలతో వర్ధన్నపేట రాజకీయం ఒక చదరంగంలా మారింది. మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా సాగుతున్న ఈ పరిణామాలు క్షేత్రస్థాయిలో ఓటర్లను సైతం విస్మయానికి గురిచేస్తున్నాయి. ఆరూరి రమేష్ వెంట వెళ్తున్న వేల సంఖ్యలోని కార్యకర్తలు, ఎర్రబెల్లి దయాకర్ రావు మార్గదర్శకత్వం, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధికారిక బలం.. ఈ మూడింటి మధ్య జరగనున్న పోరు రాష్ట్రంలోనే వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా మార్చేశాయి. రాబోయే రోజుల్లో ఈ కందువల జాతర ఇంకా ఎన్ని మలుపులు తిరుగుతుందో , ఈ రాజకీయ వలసలు ఏ పార్టీకి విజయాన్ని కట్టబెడతాయో వేచి చూడాలిమరి.

# పురపోరులో సింహం గుర్తుపై జాగృతి అభ్యర్థుల పోటీ

## కవితతో భేటీ అయిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నేతలు



తెలంగాణలోని పురపాలక సంఘాల్లో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ఇంకా రాజకీయ పార్టీగా ఏర్పడకపోవడంతో తెలంగాణ జాగృతి అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కు చెందిన సింహం గుర్తుపై పోటీచేయాలని నిర్ణయించుకున్నారు. ఈమేరకు బంజారాహిల్స్‌లోని ప్రధాన కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కవితతో ఏఐఎఫ్‌బీ పార్టీ ప్రతినిధులు భేటీ అయ్యారు. మునిసిపల్ ఎన్నికల్లో జాగృతి మద్దతుదారులు సింహం గుర్తుతో పోటీచేయాలని, ఇందుకు తమ సహకారం ఉంటుందని ఏఐఎఫ్‌బీ రాష్ట్ర అధ్యక్షుడు జావెద్ లతీఫ్, ఉపాధ్యక్షులు కె.బుచ్చిరెడ్డి, తదితరులు ప్రకటించారు. మరోవైపు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆటో డ్రైవర్లకు కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. వివిధ ఆటో యూనియన్ల నాయకులతో సమావేశమైన ఆమె.. హైదరాబాద్‌లో ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఆటో డ్రైవర్లపై జరుగుతున్న దాడులు, వేధింపులపై ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆటోడ్రైవర్లకు ఇస్తామన్న రూ.12 వేల సాయాన్ని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామని, అవసరమైతే కార్మికశాఖ మంత్రిని కలుస్తామన్నారు.